ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.06.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశం ఉగ్రవాదాన్ని ఏ మాత్రం ఉపేక్షించ లేదనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. రాష్ట్రంలో - నిరంతర విజయాలు సాధించడానికి కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య - సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. ప్రజల జీవితాల్లో శాశ్వత ప్రభావం చూపేలా - జిల్లా కలెక్టర్లు - వినూత్నంగా ఆలోచించాలని - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - రామకృష్ణారావు కోరారు.
4. మధ్యప్రాచ్యంలో సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల నుండి నిన్నటి వరకు సుమారు 23 మంది తెలంగాణ వాసులు సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు.

--------------------------

**PM CENTENARY**

ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశం ఉగ్రవాదాన్ని ఏ మాత్రం ఉపేక్షించ లేదనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. భారత పౌరులకు హాని కలిగించే వారికి ఏ స్థలము సురక్షితం కాదని భారతదేశం స్పష్టం చేసిందని అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో ఇద్దరు గొప్ప ఆధ్యాత్మిక నైతిక నాయకులు-శ్రీ నారాయణ గురు, మహాత్మా గాంధీల మధ్య జరిగిన చారిత్రాత్మక సంభాషణ శతాబ్ది ఉత్సవంలో - ప్రధానమంత్రి ప్రసంగించారు. రక్షణ రంగంలో దేశం - ఆత్మనిర్భర్‌గా మారుతోందని మోదీ చెప్పారు. భారతదేశంలో తయారైన రక్షణ పరికరాలు - త్వరలో ప్రపంచ గుర్తింపు పొందుతాయని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు

## PM SOUND BYTE

**NSD**

---------------------------

**PAC**

రాష్ట్రంలో - నిరంతర విజయాలు, రానున్న ఎన్నికల్లో విజయాలు సాధించడానికి కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య - గట్టి సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్‌లో జరిగిన TPCC రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వం రెండూ ఐక్య బృందంగా పని చేయాలని అన్నారు. ప్రభావవంతమైన పాలన, అభివృద్ధిని అందించడానికి రాబోయే 18 నెలలు – ప్రభుత్వానికి - స్వర్ణ కాలం అవుతుందని అన్నారు. బూత్, గ్రామం, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా అట్టడుగు స్థాయి సంస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ రెడ్డి - పార్టీ నాయకులను కోరారు. ప్రభుత్వ పథకాలను - సమర్థవంతంగా అమలు చేయడానికి - వాటిని చేరుకోవడానికి బూత్ స్థాయిలో - బలమైన పార్టీ ఉనికి అవసరమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ - వ్యవసాయానికి - పర్యాయపదమని ఉద్ఘాటించారు.

**PN**

---------------------------

**CS**

ప్రజల జీవితాల్లో శాశ్వత ప్రభావం చూపేలా జిల్లా కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించి వ్యవహరించాలని - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కోరారు. కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతాయనిని పేర్కొన్నారు. వన మహోత్సవం, ఇందిరమ్మ గృహ పథకం, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ విస్తరణ, భూ భారతి, సీజనల్ వ్యాధులు, టిబి ముక్త్ భారత్, వైద్య

కళాశాలల అవసరాలు మొదలైన వాటి పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన కార్యదర్శి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ గృహాల పురోగతిని సమీక్షించి మంజూరు ప్రక్రియలను జారీ చేయాలని కలెక్టర్లను కోరారు. మంజూరు చేయబడిన అన్ని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆయన కోరారు.

**PN**

------------------------

**Special Feature: 11 years Of Govt**

సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయగా మన దేశం గత దశాబ్ద కాలంగా పరివర్తన చెందింది. ముఖ్యమైన రంగాల్లో గత 11 ఏళ్లుగా ప్రభుత్వం చేసిన కృషిపై ఆకాశవాణి వార్తావిభాగం ప్రత్యేకమైన కథనాలను ప్రసారం చేస్తోంది. దేశంలోని మైనారిటీ వర్గాలకు సాధికారత, అవకాశాలు, సంస్కరణలపై ఈనాటి కథనం మీ కోసం.

**V/O** --------------------

ఈ విధంగా - దేశం అబివృద్ధి దిశలో ముందుకు సాగుతున్న కొద్దీ, దేశ సమతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే - మైనారిటీల పురోగతి - ఆర్థిక వృద్ధికి స్థిరమైన భవిష్యత్తుకు ఊతమిస్తూనే ఉంది.

**DESK**

----------------------

**BREAK....**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**PONNAM**

ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు  చేయాలని - హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ - అధికారులను ఆదేశించారు. ఈ రోజు హైదరాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. భక్తుల భద్రత విషయంలో - పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**MIDDDAY**

**--------------------------**

**POLICE**

పాస్ పోర్టు దరఖాస్తుల తనిఖీ, ధ్రువీకరణలో - తెలంగాణ పోలీసు విభాగం అత్యుత్తమ పనితీరుతో - దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. ఈ రోజు ఢిల్లీలో జరిగిన పాస్ పోర్టు అధికారుల సదస్సులో - తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం డీజీ - శివధర్ రెడ్డి - ఉత్తమ సేవా ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. "వెరీ ఫాస్ట్ యాప్" ద్వారా అత్యంత వేగంగా పాస్‌పోర్ట్ ధృవీకరణను రాష్ట్ర పోలీసులు పూర్తి చేస్తున్నారు. మూడు పని దినాల్లోనే ఎక్కువ శాతం కేసులను పరిష్కరిస్తున్నారు.

**PN**

**------------------------**

**IRAN**

మధ్యప్రాచ్యంలోని సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల నుండి నిన్నటి వరకు మొత్తం 23 మంది తెలంగాణ పౌరులు సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. ఇరాన్‌లోని మషాద్ నుండి 5 మంది, జోర్డాన్ నుండి ఒకరు, ఇజ్రాయెల్ నుండి 11 మందితో సహా 17 మంది స్వదేశానికి చేరకున్నట్లు - తెలంగాణ భవన్ అధికారులు తెలిపారు. తిరిగి వచ్చిన వారందరూ తమ సొంత ఖర్చులతో హైదరాబాద్‌కు ప్రయాణ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.  రానున్న రోజుల్లో మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని ఒక అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

**PN**

--------------------------------

**WEATHER**

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో - ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని - వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే ఏడు రోజుల్లో - రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు సాధారణంగానే ఉన్నాయి. గత 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వాతావారణ కేంద్రం తెలిపింది.

**PN**

----------------------------

**CRICKET**

లీడ్స్ లోని హెడింగ్లీలో భారత్, ఇంగ్లాండ్ జట్ల - మధ్య జరురుగుతున్న ఆండర్సన్-టెండూల్కర్ క్రికెట్ ట్రోఫీ మొదటి టెస్ట్ లో చివరి రోజున ఇంగ్లాండ్ - భారత్ నిర్ధేశించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తోంది. కడపటి వార్తలు అందేసరికి ఇంగ్లాండ్ వికెట్లు ఏమి నష్టపోకుండా 117 పరుగులు చేసింది. నిన్న చివరి సెషన్‌లో - భారత్ రెండవ ఇన్నింగ్స్ లో 364 పరుగులకు ఆలౌట్ అయింది. కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ లు అద్భుతమైన సెంచరీలు చేశారు.

**NSD**

-----------------------

**జోగులాంబ గద్వాల జిల్లా**

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో  మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలచంద్రుడు మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకంతో జీవితం, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటాయని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్న సంకల్పంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ/జోగులాంబ గద్వాల**

---------------------

**యాదాద్రి భువనగిరి జిల్లా**

వికసిత్ భారత్ అభియాన్‌లో భాగంగా ఈరోజు యాదాద్రి–భువనగిరి జిల్లాలోని రాజాపేట, ఆలేరు పట్టణాల్లో పెద్దస్థాయిలో మొక్కల నాటె కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. రాజాపేట పట్టణంలో కూడా స్థానిక బీజేపీ నేతలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు కలిసి మొక్కలు నాటారు.

**పీటీసీ/యాదాద్రి భువనగిరి**

---------------------------

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు  ఇంతటితో సమాప్తం.... తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు  జాతీయ వార్తలు వింటారు.

----------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 24th JUNE, 2025**
**SDP:HR (Released at 16:13) PAGE NO: 01**

**PAC:** Chief Minister Revanth Reddy emphasised the need for strong coordination between the Congress party and the government to ensure continued success and

future electoral victories in the State. Speaking at the State Pradesh Congress Committee (TPCC) Political Affairs Committee (PAC) meeting held at party headquarters Gandhi Bhavan at Nampally in Hyderabad today, Revanth Reddy said that both the party and the government must function as a unified team. He said the coming 18 months would be a golden period for the government to deliver impactful governance and development. He urged party leaders to prioritise grassroots-level organization by forming committees at the booth, village, and mandal levels, noting that a strong party presence at the booth level is essential for effective implementation and outreach of government schemes. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka declared that Congress is synonymous with agriculture. He highlighted the government's major initiatives in the farming sector, including a 2 lakh rupees farmer loan waiver, 24-hour free electricity supply, investment assistance, farmer insurance, and a 500 rupees per quintal bonus for those cultivating fine rice (Sanna). PN 16

**WEATHER:** Thunderstorm accompanied by lightning and strong surface wind is likely to prevail at isolated places in all districts of Telangana during the next five days. The Meteorological Centre said in its daily weather report today that light to moderate rain or thundershowers is likely to occur at a few places or at isolated places over the state during the next seven days. The Southwest Monsoon has been normal over Telangana. The report added that heavy rainfall occurred at isolated places in Kumaram Bheem district during the last 24 hours, with rain reported at a few locations across the State during the same period. PN 8

**IRAN:** The safe return of Telangana citizens from conflict-affected regions in the Middle East continues, with total number of evacuees reaching 23 till yesterday. This evacuation effort is being closely monitored and coordinated by State Government. Officials at Telangana Bhavan said 17 new arrivals were recorded, including 5 from Masshad in Iran, one from Jordan, 11 from Israel yesterday. All

returnees are making their travel arrangements to Hyderabad at their own expense. Further arrivals are anticipated later today, an official statement said today.PN 7



**PONNAM:** State Transport Minister and Hyderabad District In-Charge Ponnam Prabhakar announced that Secunderabad Ujjain Mahankali Bonala festival which is on July 13, will be organized on an unprecedented scale. The minister who visited the Ujjain temple reviewed preparations with officials from various departments. He emphasized need for inter-departmental coordination and public cooperation to ensure festival's success. Reflecting on last year's smoothly executed celebrations, Prabhakar directed officials to provide comprehensive facilities for with special attention to women carrying Bonams, offering to the Goddess. MIDDAY 8

**IT:** The State government is in the process of incorporating Artificial Intelligence (AI) tools into its famed TG-iPASS. The industrial approval system in the 10 years since introduction has been instrumental in helping attract multi-million dollar investments to the State. Industries and IT Minister D. Sridhar Babu announced the decision to integrate AI into the Telangana Industrial Project Approval and SelfCertification System (TG-iPASS) during an interaction with a delegation of French business representatives that met with him at State Secretariat in Hyderabad today. The AI integration is to enhance transparency and speed in clearances, a press release from the Minister's office said. Sridhar Babu urged French delegation to explore for their investment and growth opportunities in the State. PN 10

**POLICE:**Telangana police's use of technology and integrating it with expediting passport verification has been recognised as best performing digital platform in the country for passport applicant verification. According to External Affairs Ministry's latest national metrics, Telangana leads country in passport verification efficiency, resolving a majority of applications within a record three working days.

Receiving national award on the occasion, Director General (Intelligence) Shivdhar Reddy remarked that State Police is proud to have set a “gold standard” in passport verification and department actively worked on further innovations to enhance citizen experience. PN 9

**CRICKET**: In the Anderson-Tendulkar Cricket Trophy, England were _____ for _____ a short while ago, against India on fifth and last day of the first test at Headingley, Leeds. Hosts England are chasing a target of 371 runs. Yesterday, India were bowled out for 364 in their second innings, following a late collapse in the final session. The innings featured outstanding centuries from K L Rahul and Rishabh Pant. NSD 5



**PM - CENTENARY:**Prime Minister Narendra Modi has said Operation Sindoor has sent a strong global message about India’s zero-tolerance policy towards terrorism. He said India has made it clear that no place is safe for those who harm Indian citizens. He said the country’s defence decisions are now based on what is right and necessary in national interest. The Prime Minister was speaking at the centenary celebration of the historic conversation between two of India’s greatest spiritual and moral leaders-Sree Narayana Guru and Mahatma Gandhi-held in New Delhi today. He emphasized that country is becoming increasingly Aatmanirbhar in the defence sector. He expressed confidence that Indian-made defence equipment will soon gain global recognition.**// BYTE// NSD 10**

**CS:** State Chief Secretary Ramakrishna Rao exhorted district collectors to think innovatively to make a lasting impact in the lives of the people. He said that there is a tremendous scope for the Collectors to take up the development and welfare programmes of the government in their respective districts which will go a long way in the upliftment of poor and downtrodden. Chief Secretary who held a review meeting through video conference with district collectors on the progress of Vana Mahotsavam, Indiramma housing scheme, availability of fertilizers, Oil Palm

Expansion, Bhu Bharathi, seasonal illness, TB Mukht Bharath and Medical Colleges requirements etc. Chief Secretary asked collectors to review the progress of Indiramma houses and issue sanction proceedings. He asked them to ensure that all the sanctioned houses be grounded immediately. On Vanamahotsavam, the collectors were told to conduct district monitoring consultative committee meeting and effectively review the status with the concerned departments. PN 13

**TICKET**The entry ticket prices for monuments and museums under the care of Department of Archaeology and Museum in Telangana have been hiked from 10 to 20 rupees. However, charges for use of mobile phone and camera have been kept unchanged at 50 rupees. An Archaeology department official said hike is affected after nearly 15 years. The raised ticket prices have come into immediate force across the State. In Hyderabad, three most visited tourist places are under Central government with Golconda Fort and Charminar under care of Archaeological Survey of India and the Salar Jung Museum under the Department of Culture. PN 8



**ETALA:** Malkajgiri BJP MP Etala Rajender made allegations against erstwhile BRS government stating that his phone was also tapped during his tenure with the party and subsequent elections. Speaking to media after giving his statement to the SIT in phone-tapping case, Rajender revealed that his phone was monitored with intensified surveillance during 2021 Huzurabad by-election and during 2023 Huzurabad and Gajwel elections. Rajender accused former Chief Minister Chandrasekhar Rao of controlling intelligence operations when in power. PN(SB)

**HEADLINES**

1. Prime Minister Narendra Modi says Operation Sindoor sent a strong global message about India's zero-tolerance policy towards terrorism.

2. Chief Minister Revanth Reddy emphasised need for coordination between Congress party and the Government to ensure continued success and future electoral victories in the State.

3. State Chief Secretary Ramakrishna Rao exhorts district collectors to think innovatively to make a lasting impact in the lives of the people.

4. The safe return of Telangana citizens from conflict-affected regions in the Middle East continues, with total number of evacuees reaching 23 till yesterday.

**ORDER**

PM CENTENARY – PAC – CS - IT

**BREAK**

ETALA - PONNAM – IRAN – WEATHER – CRICKET - TICKET - POLICE —- OTHER ITEMS IF ANY…